# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 149 ప్రకాశం, శనివారం 28- 02 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## పాల కేంద్రాలను తనిఖీ చేసిన కందుకూరు పశుడివిజన్ అధికారులు





**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పాలకేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. రాజమండ్రి కంబాల చెరువులో జరిగిన కల్తీ పాలులో ఆరుగురు మృతి చెందగా, ఏడుగురు వైద్యశాలలో వైద్య సేవలను పొందుతున్న విషయశీ పాఠకులకు విదితమే.పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి. ఆదేశాల మేరకు కందుకూరు డివిజన్ పరిధిలోని కందుకూరు మండలంలోని విక్కిరాల పేట, కొండి, కోవూరు తదితర గ్రామాలలో పాలకేంద్రాలను కోవూరు పశువైద్యాధికారి వై. శ్రీకాంత్ తనిఖీ చేశారు. వలేటి వారి పాలెంలో పశు సంవర్ధక ర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్ చెన్నకేశవులు, మండలంలోని పోకూరులో ఇన్చార్జి పశువైద్య అధికారీ సుధాకర్ పాల కేంద్రాలను తనిఖీ చేశారు. ఆయా పాలకేంద్రాల్లోని వెన్న శాతం మిషను, రికార్డులను పరిశీలించారు.





**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా...** ఈనెల 25వ తారీఖున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభలో మాట్లాడిన మాటలపై శుక్రవారం మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు తామే మొదలుపెట్టి తామే పూర్తి చేస్తాము అని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారని. వెలుగొండ ప్రాజెక్టు మొదలు మొదలుపెట్టిన నారా చంద్రబాబు నాయుడు 1996 నుంచి 2004 వరకు 8 సంవత్సరాల కాలంలో వెలుగొండ ప్రాజెక్టు శంకుస్థాపన చేసిన మాటయితే వాస్తవం కానీ ప్రాజెక్టుకు సంబంధించి ఒక తట్ట మట్టి తీయలేదు ఒక రూపాయి ఖర్చు పెట్టలేదు ఒక గజం స్థలం కూడా ల్యాండ్ ఎక్విజేషన్ చేయలేదని అన్నారు. ఆ తర్వాత 2014 నుంచి 2019 వరకు కాగ్ నివేదిక ప్రకారం 1150 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని అన్నారు. మొత్తం వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడానికి 9000 కోట్ల రూపాయల అవసరమైతే అన్న మీరు ఇప్పటివరకు 5,450 కోట్లు మాత్రమే ప్రాజెక్టుపై ఖర్చు చేశారని. ఇంకా 3500 కోట్ల రూపాయల అవసరమైతే మరి మీరు టన్నెల కోసమే 496 కోట్లు నిధులను విడుదల చేశారు. అలాగే ఈ సంవత్సరం జూలై నాటికి ప్రాజెక్టు పూర్తి చేసి నీరు అందిస్తామని అన్నారు. మరి మిగిలిన నిధులను బడ్జెట్లో ప్రస్తావించలేదు మరి ఎలా వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తారని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో గత 100 సంవత్సరాలుగా చుక్కల భూమి మరియు అసైన్మెంట్ భూములు రైతులకు 20గా కింద తమ పొలాలు రైతులకు హక్కుదారులుగా చేసేందుకు 100 సంవత్సరాల పైగా ఇంతమంది ముఖ్యమంత్రి చేయని పనిని జగన్మోహన్ రెడ్డి చేశారు. కానీ వారు ల్యాండ్ టైటిలింగ్ పాస్ పుస్తకానికి వారు ఫోటో పెట్టుకోవడం ఆయన చేసిన తప్పు. ఇప్పుడు ఆ ల్యాండ్ టైటిల్ ని మీరేం చేశారు ఒక ఫోటో మాత్రమే తీసేసారు. అంటే ప్రతిపక్షంలో ఉన్న మీరు మీ ప్రభుత్వ భూములను జగన్మోహన్ రెడ్డి కాజేస్తారు అని ప్రచారం చేసి అధికారులకు వచ్చిన మీరు ఇప్పుడు ఒక ఫోటో మాత్రం తీసేసి ల్యాండ్ టైటిల్ ని మీరు ఎలా నడిపిస్తున్నారు అంటే ప్రజలను మీరు మోసం చేయట్లేదా అని ప్రశ్నించారు.....

## అసెంబ్లీలో చర్చలను తిలకించిన విద్యార్థులు ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు



**ఉలవపాడు క్రైం కౌంటర్ ప్రతినిధి,** అసెంబ్లీ కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూసే అవకాశం ఉలవపాడు మండలంలోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దక్కింది. శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆహ్వానంతో ఉలవపాడు మండలంలోని కరేడు హైస్కూల్ లో 9వ తరగతి చదువుతున్న 28 మంది విద్యార్థులు, శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణానికి వెళ్లారు. ప్రేక్షకుల గ్యాలరీలో కూర్చొని, వ్యవసాయ రంగంపై జరుగుతున్న చర్చను సుమారు అరగంట సేపు ప్రత్యక్షంగా తిలకించారు. స్పీకర్ సభను నడిపిస్తున్న విధానం, మంత్రి అచ్చెన్నాయుడు ప్రసంగం, సభ్యుల స్పందన, అక్కడి నియమాలను గమనించారు. అనంతరం విద్యార్థులంతా, అక్కడే ఉన్న కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ను కలిశారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో ఎమ్మెల్యేలు ప్రస్తావించే అంశాలు, సభ నిర్వహణ, ఇతర అంశాలను ఆయన గురించి విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తో పాటు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య లతో కలిసి విద్యార్థులు గ్రూప్ ఫోటో దిగుతూ సందడి చేశారు.
కరేడు హైస్కూల్ పీడీ పీ.శ్రీనివాసులు, సోషల్ టీచర్ పి.సుబ్బారావులు విద్యార్థులుపాల్గొన్నారు.

## ఒంగోలు కార్గో సిబ్బంది సేవలు అందేనా,






**ఒంగోలు క్రైశీకౌంటర్ ప్రతినిధి,** ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ప్రకాశం రీజియన్ ఒంగోల్ కార్గో సెంటర్ లో పార్సిల్ కొరియర్ సర్వీసు డెలివరీ కౌంటర్శ్రీలలోఐదు స్విఫ్ట్ లలో 20 మంది సిబ్బంది విధులను నిర్వహిస్తున్నారు. ఉదయము 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సిబ్బంది విధులను నిర్వహించవలసిఉంది. కొందరు సిబ్బంది కబుర్లు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారని పలువురు నుంచి సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి.పార్శిల్ లను ఇవ్వమని అడిగితే వ్యక్తులపై సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని పలువురు వాపోతున్నారు. మేము ఇంతే మేము మారమని కార్గో సెంటర్ కు వారిపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. పట్టపగలే సిబ్బంది చుక్కలను చూపిస్తున్నారు ఇప్పటికైనా ఆర్టిసి ఆర్ ఎం సత్యనారాయణ జోక్యం చేసుకొని కార్గో సెంటర్ సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించే విదశీగా చూడాలని పలువురు కోరుతున్నారు.

## జనసేన పార్టీ ఉద్యమి క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రారంభం కార్యక్రమము

### మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి




**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,** ప్రకాశం జిల్లాలో ఒంగోలులో మాజీ మంత్రి జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి నివాసంలో జనసేన పార్టీ ఉద్యమి క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో జనసేన పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్న జనసేన పార్టీ కొండపి నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యంతో ముందుకు సాగితే విజయమే మీ వెంట వస్తుంది..

### చావా శ్రీనివాసులు (ప్రధానోపాధ్యాయులు)




**పామూరు, ఫిబ్రవరి 27, క్రైం కౌంటర్** విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగితే విజయమే మీ వెంట వస్తుందని మార్కొండపురం జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం పామూరు మండలం మార్కొండాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం జరిగిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా నిమ్మచెట్లపల్లి కృష్ణ మందిరం పౌండర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ రాగిపిండి లక్ష్మినారాయణ రెడ్డి సమకూర్చిన విద్యా కిట్లను 34 మంది పదవ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్. ఎం.సి చైర్మన్ కాకర్ల జనార్దన్, సాఫ్ట్వేర్ ఇంజినీర్ రాగిపిండి లక్ష్మీ నారాయణరెడ్డి వివిధ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కె.వి. భాస్కరరెడ్డి, ఎస్. చైతన్య, వి. రమేష్‌బాబు, దివ్యభారతి, షేక్ రంజానుబి, వి. జానకి జ్యోష్ణ, ఏ. సుమన్, సిఆర్పి నీలవేణి, తదితరాలు పాల్గొన్నారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....** మార్కాపురం మండలం కొండేపల్లి గ్రామం శ్రీ ఆరె నతానియెలు (పాస్టర్) శ్రీమతి సరోజిని , కుమార్తె ప్రియాంక. నవీన్ కుమార్ , వివాహ వేడుకల్లో పాల్గొన్న ఏపీఐఐసీ మాజీ చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ వైఎస్ఆర్ సీపీ పరిశీలకులు మార్కాపురం మాజీ ఎమ్మెల్యే శ్రీ జంకె వెంకటరెడ్డి ...

# మార్చి 1 న శ్రీగిరిలో అఖండ హనుమాన్ చాలీసా పారాయణ

## శ్రీ గిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి వెల్లడి





**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,**నగరం లోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మార్చి 1వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీ గిరి గో క్షేత్రంలో బాల బాలికలతో అఖండ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమంతో పాటు శ్రీగిరి క్షేత్ర పాలకుడు అభయాంజనేయ స్వామి వారికి విశేష పూజలు జరుగుతాయని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్యనిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్, ధర్మకర్తల మండలి ప్రతినిధులు వెల్లడించారు.

ప్రముఖ ఆధ్యాత్మిక శిక్షణా సంస్థ చిన్మయ మిషన్ స్థాపించి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకుని చిన్మయ అమృతోత్సవం పేరిట మార్చి 1వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీగిరి దేవస్థానం గో క్షేత్రంలో జరుగ నున్న అఖండ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వివరాలకు..పేర్ల నమోదుకు శ్రీ గిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

ప్రతి ఆదివారం శ్రీగిరి బాల విహార్ శిక్షణా తరగతులు;

చిన్మయ మిషన్ తోడ్పాటుతో ప్రతి ఆదివారం ఉదయం 9.30 గంటలకు శ్రీ గిరి గో క్షేత్రంలో జరిగే శ్రీగిరి బాల విహార్ ఆధ్యాత్మిక ధ్యాన వ్యక్తిత్వ వికాస ఉచిత శిక్షణా తరగతులలో బాల బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు కోరారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్.,...ప్రకాశం జిల్లా....**ఈరోజు అమరావతి నందు డీ.జే.ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఒంగోలు నియోజకవర్గంలోని స్కాలర్షిప్ ద్వారా చదివిస్తున్న 100 మంది విద్యార్థులును శాసనసభను సందర్శించడం జరిగినది. బాలల శాసనసభ యాత్ర పేరుతొ అసెంబ్లీ సమావేశాలు ఎలా నిర్వహిస్తారో సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలు ఎలా చర్చిస్తారో అని విద్యార్థులకు విజ్ఞాన యాత్రలో భాగంగా విద్యా శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ బాబు , కార్యక్రమన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్బంగా అసెంబ్లీ అవరణలో గౌరవ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు ,కి మరియు ట్రస్ట్ సభ్యులకు విద్యార్థిని విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేయండం జరిగినది. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమం మాత్యులు స్వామి , విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ , మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి , గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తముల అశోక్ రెడ్డి , ట్రస్ట్ నిర్వాహకులు దామచర్ల నాగ సత్యలత , దామచర్ల అనిషా లక్ష్మి , మరియు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నడం జరిగినది.....

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా చిత్తూరు వెంకటేశ్వర్లుకు ఘన సన్మానం

**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,**తెలుగు భాషా బోధనలో విశేష కృషి చేసి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన చిత్తూరు వెంకటేశ్వర్లును స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం సిబ్బంది శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాలప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూవెంకటేశ్వర్లు తెలుగు సబ్జెక్టును విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించడమే కాకుండా, పాఠశాల అభివృద్ధికి మరియు పాఠశాలలో జరిగే ప్రతి కార్యక్రమంలోనూ అందిస్తున్న అపారమైన సహకారం ఎంతో అభినందనీయమని కొనియాడారు.ఫస్ట్ అసిస్టెంట్ రమణయ్య మాట్లాడుతూ.. వెంకటేశ్వర్లు కేవలం మంచి ఉపాధ్యాయుడే కాకుండా, గొప్ప స్నేహశీలి సేవాభావం కలిగిన వ్యక్తి అని పేర్కొన్నారు. విద్యార్థులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి నిరంతరం తోడ్పాటునందిస్తారని తెలియజేశారు. సీనియర్ ఉపాధ్యాయులు ఎస్ మాధవ రెడ్డి మాట్లాడుతూ తనకు చిత్తారు వెంకటేశ్వర్లు 23 సంవత్సరాలుగా తెలుసని వృత్తిపట్ల నిబద్ధత కలవాడని మంచి స్నేహసీలని పాఠశాలలో జరిగే అన్ని కార్యక్రమాలలో తన వంతు సహకారం అందించి కార్యక్రమాల్ని విజయవంతమయ్యేటట్లు చేస్తారని కొనియాడారు .

సన్మాన గ్రహీత చిత్తూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ "బోధనను నా బాధ్యతగా



భావించి సక్రమంగా నిర్వర్తిస్తున్నాను. పాఠశాల అభ్యున్నతికి నా వంతు కృషిని ఎప్పటికీ కొనసాగిస్తాను. నన్ను గుర్తించి గౌరవించిన ప్రధానోపాధ్యాయులకు తోటి సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలను" అని భావోద్వేగంగా పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బంది అందరూ పాల్గొని వెంకటేశ్వర్లు ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. తోటి ఉపాధ్యాయులు , సిబ్బంది ప్రసంగాలతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# మాలకొండలో పలు రకాల వేలం పాటలు



**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి ,పోకూరి మాల్యాద్రి,** మండలంలోని మాలకొండలో కొలువుతీరి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహా స్వామి ఆలయంలో శుక్రవారం ఆలయ అధికారులు ఆధ్వర్యంలో 11 దుకాణాలకు సంబంధించి వేలం పాటలను నిర్వహించారు. వేలం పాటల ద్వారా రూ 1,86,25000 కోట్ల ఆదాయం ఆలయ డిప్యూటీ కమీషనర్ ఎస్.చంద్ర శేఖర్ తెలిపారు.

# జనగణనకు సన్నాహాలు



**క్రైం కౌంటర్ న్యూస్ :** చిత్తూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 27 కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో జనగణనకు సన్నాహాలు చేపట్టామని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) మోహన్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, 2021లో జనగణన చేపట్టాల్సి ఉండగా, కరోనా తదితర కారణాలతో నిలిచిపోయిందన్నారు. జిల్లాల విభజన తర్వాత ఈ ఏడాది ఏప్రిల్ నెల నుంచి రెండు దశల్లో ఈ ప్రక్రియను డిజిటల్ విధానంలో చేపట్టేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. తొలుత గృహాలు, ఆయా కుటుంబాల్లోని సభ్యుల నమోదుకు కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు.

రెండు దశలిలా..

తొలిదశలో ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) సర్వేలో భాగంగా ఇల్లు, ఇతర నిర్మాణాలను గుర్తిస్తారు. 150 నివాస సముదాయాలను ఎన్యుమరేటర్‌కు కేటాయిస్తారు. మే ఒకటో తేదీనుంచి ఈ ప్రక్రియను ప్రారంభించి, నెలాఖరుకు పూర్తిచేయాల్సి ఉంటుంది. అనంతరం జాతీయ స్థాయిలో వచ్చే ఏడాదిలో జనగణన ప్రారంభిస్తారు.

33 అంశాలతో..

ఇంటింటికీ వచ్చే ఎన్యుమరేటర్లు ఆయా కుటుంబాలకు సంబంధించి 33అంశాల సమాచారం సేకరిస్తారు. కుటుంబంలో వ్యక్తులు, యజమాని వివరాలు, కులం, నివాస భవన స్థితి, సామాజిక మాధ్యమాల వినియోగం, తాగునీరు, వంటగది, మరుగుదొడ్డి, ఇల్లు ఏ తరహా నిర్మాణం, ఇంట్లో ఏయే పరికరాలు ఉన్నాయి తదితర వివరాలతో మొత్తం 33 అంశాలను నమోదు చేస్తారు.

కొత్త జిల్లాల ప్రకారమే..

కొత్త జిల్లాల ప్రకారమే గ్రామాలు, పట్టణాల్లో జనాభాలెక్కలు చేపట్టనున్నారు. ఈసారి జనగణన ప్రక్రియ మొబైల్ యాప్, ఆన్‌లైన్ ద్వారా డిజిటల్ విధానంలో జరగనుంది. జిల్లాలోని 27 మండలాలు, చిత్తూరు నగర కార్పొరేషన్, నాలుగు మునిసిపాలిటీలు, 625 గ్రామ పంచాయతీల్లో ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరిస్తారు.

ఏప్రిల్ 15 నుంచి..

ఏప్రిల్ 15వ తేదీనుంచి నెలాఖరు వరకు కేంద్రం ప్రకటించిన ప్రత్యేక యాప్‌లో కుటుంబ వివరాలన్నీ వ్యక్తిగతంగా ఎవరైనా నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. మే ఒకటో తేదీనుంచి నెలాఖరులోగా ఎన్యుమరేటర్లు వారి పరిధిలో ఇంటింటా తిరిగి పూర్తివివరాలు సేకరించనున్నారు. అదే సమయంలో వ్యక్తిగత యాప్‌లో నమోదు చేసుకున్న వారి వివరాలను కూడా మరోసారి పునఃపరిశీలన చేయనున్నారు. ఇదే సమయంలో ప్రతి ఇంట్లో ఎంతమంది కుటుంబ సభ్యులు ఉంటున్నారో నమోదు చేస్తారు. రెండో దశ కింద 2027 ఫిబ్రవరిలో 21 రోజులపాటు ఇంటింటికీ వెళ్లి జనగణన చేపట్టనున్నారు. తొలిదశలో నమోదుచేసిన కుటుంబసభ్యుల సంఖ్య స్థానంలో వారి పేర్లను నమోదు చేస్తారు.

పక్కాగా ఏర్పాట్లు

జనగణనను పక్కాగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. మాస్టర్ ట్రైనీలను మండలానికి నలుగురు చొప్పున ఎంపిక చేసి, వారికి డిజిటల్ విధానంలో శిక్షణ ఇవ్వనున్నాం. మార్చి 6, 7, 8 తేదీల్లో 150 మందికి స్థానిక సీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణ ఇవ్వనున్నట్లు డీఆర్వో తెలిపారు.

# డ్రైవింగ్ పరీక్ష కఠినతరం

**ఒంగోలులో ఆటోమేటెడ్ టెస్ట్ ట్రాక్**

**నైపుణ్యం ఉన్న వారికే లైసెన్స్**

**రోడ్డు భద్రత లక్ష్యంగా ముందుకు**

**ట్రాక్‌పై సెన్సార్లు, సీసీ కెమెరాలు**




**క్రైం కౌంటర్ న్యూస్ :**ఒంగోలు క్రైం, ఫిబ్రవరి 27 రహదారి భద్రత, లైసెన్స్‌ల జారీలో పారదర్శకత పెంచడం లక్ష్యంగా డ్రైవింగ్ పరీక్షలను కఠినతరం చేయను న్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రాష్ట్రప్రభుత్వం ఈ మేరకు చర్యలు చేపట్టింది. ఒంగోలు, ఏలూరు, విజయన గరం, అనకాపల్లిలో ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టు ట్రాక్‌ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. అందుకోసం మారుతీ సుజుకీ ఇండియాతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. పదిరోజుల క్రితం మారుతీ సుజుకీ కంపెనీ ప్రతినిధులు ఒంగోలులోని ఆర్టీవో కార్యాలయ ఆవరణను పరిశీలించారు. పనులు ప్రారంభిస్తే ట్రాక్ పూర్తికావడానికి రెండు నుంచి మూడు నెలలు పడుతుందని రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు. డ్రైవింగ్ టెస్టు పూర్తిగా సెన్సార్లు, సీసీ కెమెరాల ఆధారంగా జరుగుతుంది. ఫలితం డిజిటల్ కంప్యూటర్ ద్వారా వస్తుంది. ఎలాంటి చిన్న తప్పు చేసినా టెస్టు పాస్ అయ్యే పరిస్థితి ఉండదు. ఒంగోలులో ఏర్పాటు చేయనున్న డ్రైవింగ్ టెస్టు ట్రాక్‌లో ద్విచక్రవాహనాలు, కారు, హెవీ మోటార్ వాహనాలు, ఆటోలకు సంబంధించిన డ్రైవింగ్ పరీక్షలు జరుగుతాయి. ఈ ప్రాజెక్టు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏర్పాటు కానుంది. రవాణా శాఖ తరఫున ట్రాక్ ఏర్పాటుకు అవసరమైన స్థలం, సివిల్ పనులు, విద్యుత్ సౌకర్యం సమకూరుస్తారు. సుజుకీ కంపెనీ సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషియల్ రెస్పాన్స్‌బులిటీ) ట్రాక్‌ల రూపకల్పన, అత్యాధునిక సెన్సారు,?ల కెమెరాలు ఏర్పాటు, సాఫ్ట్‌వేర్ నిర్వహణ భాధ్యతలు చూస్తుంది. ఆ మేరకు ఆ కంపెనీతో రవాణా శాఖ ఈనెల 3న అమరావతిలో ఒప్పందం చేసుకుంది. కార్పొరేట్ సామాజిక బాధ్యతగా కంపెనీ ఆటోమెటేడ్ డ్రైవింగ్ ట్రాక్, రవాణ శాఖతో కలిసి ఏర్పాటు చేస్తుంది. మూడేళ్ల పాటు నిర్వహణ బాధ్యత సుజుకీ కంపెనీ చూస్తుంది.

# ప్రపంచానికి ఏపీ ఆక్వా హబ్‌గా మారుతుంది: చంద్రబాబు



**క్రైం కౌంటర్ న్యూస్ , ఫిబ్రవరి 27** రాష్ట్రంలో ఆక్వా సాగును మరింత ప్రోత్సహిస్తామని, ప్రపంచానికి ఏపీ ఆక్వా హబ్‌గా మారుతుందని చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని, వైసీపీ హయాంలో రైతుల ఆత్మహత్యలు పెరిగాయని చంద్రబాబు విమర్శించారు. అన్నదాత సుఖీభవపై విమర్శలు వస్తున్నాయని, అయితే రైతులు ఏఐ టెక్నాలజీని వినియోగించుకునేలా, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. సీమలో హార్టికల్చర్‌ను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు.

# ఒకరోజు ముందే..



**క్రైం కౌంటర్ న్యూస్ :** ఒంగోలు, ఫిబ్రవరి 27 : వరుసగా మూడో నెల కూడా ఒకరోజు ముందుగానే సామాజిక పింఛన్ల పంపిణీని శనివారం ప్రభుత్వం నిర్వహించనుంది. ప్రతినెలా ఒకటో తేదీన పింఛన్‌లను అందజేస్తున్న విషయం తెలిసిందే. ఒకటో తేదీ సెలవుదినం అయితే ఒకరోజు ముందుగానే పంపిణీ చేస్తోంది. అలా వరుసగా ఇప్పటికే రెండు నెలలు ముందుగానే ఇచ్చింది. ఈ ఏడాది జనవరి 1న ఇవ్వాల్సిన పింఛన్‌ను నూతన సంవత్సర వేడుకల కారణంగా డిసెంబరు 31నే అందజేశారు. ఫిబ్రవరి ఒకటో తేదీ ఆదివారం రావడంతో జనవరి 31నే ఇచ్చారు. మార్చి 1వతేదీ మళ్లీ ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగానే శనివారం పంపిణీకి ప్రభుత్వం ఆదేశించింది. అలా వరుసగా మూడో నెల కూడా లబ్ధిదారులకు ఒకరోజు ముందుగానే పింఛన్ సొమ్ము అందనుంది. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల పరిధిలో మొత్తం 2,19,557 మంది వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ కేటగిరీలకు చెందిన లబ్ధిదారులు ఉన్నారు. వారికి రూ. 95.38 కోట్లను పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అందుకోసం సంబంధిత సిబ్బంది శుక్రవారమే బ్యాంకుల నుంచి నగదు డ్రా చేశారు. ఇదిలాఉండగా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పేదల సేవలో పేరుతో నిర్వహిస్తున్న ప్రభుత్వం అధికార యంత్రాంగంతోపాటు కీలక ప్రజాప్రతినిధులను కూడా భాగస్వామ్యులు కావాలని ఆదేశించింది. తదనుగుణంగా ప్రతినెలా మంత్రులు, ఎమ్మెల్యేలు ఇతర ముఖ్యనేతలు పాల్గొంటున్నారు. ఆ ప్రకారం శనివారం జిల్లాకు చెందిన మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి జరుగుమల్లి మండలం దావగూడూరులో పాల్గొననున్నారు. మరో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సంతమగులూరు మండలం ఏల్చూరులో హాజరవుతారు. ఎమ్మెల్యేలు, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జీలు ఇతర ముఖ్యనేతలు తమ తమ ప్రాంతాల్లో ఈ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

# పెసర పంటకు కష్టకాలం !

**ఇంకా ఏర్పాటు చేయని మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలు**

**చీడపీడలతో తగ్గిన పంట దిగుబడి**

**ఆందోళనలో రైతులు**



**క్రైం కౌంటర్ న్యూస్ , ఫిబ్రవరి 27** గోదావరి, కృష్ణా కాల్వల కింద రెండో పంటగా సాగుచేసిన పెసల పంటకు కష్ట కాలమొచ్చింది. ఈ ఏడాది పంటకు చీడపీడల తాకిడితో పాటు దిగుబడి తగ్గడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట చేతికొచ్చే కాలం సమీపిస్తున్నప్పటికీ ఇంకా వీటిని కొనుగోలు చేయడానికి మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఆందోళనలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రధానంగా 30 శాతం పైబడి పంట కోతలు పూర్తయ్యాయి. ఆరుగాలం పండించిన పెసలను రైతులు ఒబ్బిడి చేసుకుని.. నూర్పిడి చే యడానికి సర్వం సన్నద్ధం అవుతున్నారు. దెందులూరు, పెదపాడు, ఏలూరు రూరల్, పెదవేగి, భీమడోలు, ఉంగుటూరుల్లో ఐదు వేల ఎకరాల పైబడి ఈ ఏడాది పెసలు పంటను రైతులు సాగు చేశారు. తీరా పంట చేతికొచ్చే సమయంలో దిగుబడి తగ్గి దిగులు చెందుతున్నారు.

'మొంథా'తో దెబ్బతిన్న రైతు..

గతేడాది తుఫాన్‌ల తాకిడితోపాటు మొంథా తీవ్రంగా వరి రైతులను దెబ్బతీసింది. ఆ పంట చాలా వరకు పోయినప్పటికి.. రెండో పంటలోనైనా అతి తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభాలు వచ్చే పెసల పంటపై రైతులు ఆసక్తి కనబర్చారు. ఈ పంటకు రైతులందరూ గ్రామాల్లోని పెట్టుబడిదారులైన పురుగుమందు వ్యాపారులను ఆశ్రయించారు. వ్యవసాయశాఖ ధికారుల పర్యవేక్షణ లేకపోవడం.. తగిన సూచనలు, సలహాలు ఇచ్చే వారు లేకుండాపోయారు. పెట్టుబడి ఇచ్చేది పురుగుమందు వ్యాపారులే కావడంతో పంట కాలం పూర్తయే సమయానికి ఒకటి లేదా రెండుసార్లు పిచికారీ చేసే పురుగుమందులను వ్యాపారుల లాభాల కోసం రైతులతో నాణ్యమైనవంటూ చెప్పి మందులు అంటకట్టి ఎక్కువ ధర గల పురుగుమందులను నాలుగు లేక ఐదు సార్లు పెసల పంటలకు పిచికారీ చేయించారు. మొదట్లో పంట బాగా ఉన్నప్పటికి పంట చేతికొచ్చే సరికి పెట్టుబడి ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. చివరకు ఎకరాకు రెండు నుంచి మూడు క్వింటాళ్ల వరకు పంట దిగుబడి రావడంతో రైతులు లబోదిబోమంటున్నారు. కొనుగోలు కేంద్రాలెక్కడ ? ప్రస్తుతం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసే విషయంలో స్పష్టత ఇవ్వలేదు. రైతులు 30 శాతం నియోజకవర్గంలో పెసల కోతలు పూర్తైన నేపథ్యంలో ఆ పంటలను క్వింటా రూ. 7వేలకు పెట్టుబడి పెట్టిన పురుగుమందుల యజమానులే కొనుగోలు చేస్తామని ముందుకొస్తున్నారు. పెట్టుబడి తీసుకుని ఉండడం.. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయకపోవడంతో ఏమి చేయాలో తెలియని అయోమయస్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. గతేడాది ఇదే సీజన్‌లో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా క్వింటాకు మద్దతు ధర రూ. 8,600కు ఇచ్చి పెసలను కొనుగోలు చేసింది. ఇప్పుడా ఆ పరిస్థితి లేక రైతులు ఎవరిని ఆశ్రయించాలో అర్థం కావడం లేదు. ప్రభుత్వం ఎప్పుడు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తారో ? అని రైతులు ఎదురు చూస్తున్నారు. ఇప్పటికైనా పంట కోతలు పూర్తయిన చోట్ల కేంద్రాలను ఏర్పాటు చేసే దిశగా ప్రజాప్రతి నిధులు, అధికారులు చొరవ తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణకు అస్వస్థత.. హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స

**క్రైం కౌంటర్ న్యూస్ , ఫిబ్రవరి 27** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అస్వస్థతకు గురయ్యారు. తాజా సమాచారం ప్రకారం, ఆయన స్వల్ప బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైనట్లు తెలుస్తోంది. ప్రాథమిక లక్షణాలు కనిపించిన వెంటనే కుటుంబ సభ్యులు అప్రమత్తమై, మెరుగైన వైద్యం కోసం ఆయనను వెంటనే హైదరాబాద్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన నగరంలోని ప్రముఖ సిటీ న్యూరో సెంటర్‌లో చేరి చికిత్స పొందుతున్నారు.

నిన్న రాత్రి ఆస్పత్రిలో చేరిన బొత్సకు వైద్యులు అత్యవసర పరీక్షలు నిర్వహించారు. మెదడులో స్వల్ప రక్తపోటు మార్పుల కారణంగా ఈ సమస్య తలెత్తినట్లు వైద్య బృందం గుర్తించింది. ప్రస్తుతం నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో ఆయనకు ఐసీయూలో చికిత్స కొనసాగుతోంది. ఆయన ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్న వైద్యులు, ఎప్పటికప్పుడు బులెటిన్ల ద్వారా సమాచారాన్ని కుటుంబ సభ్యులకు మరియు మీడియాకు చేరవేస్తున్నారు.


ప్రస్తుతానికి బొత్స సత్యనారాయణ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్య వర్గాలు ధృవీకరించాయి. ఆయన స్పృహలోనే ఉన్నారని, వైద్యానికి సహకరిస్తున్నారని సమాచారం. ఎటువంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని, మరికొద్ది రోజుల పాటు విశ్రాంతి తీసుకుంటే పూర్తి స్థాయిలో కోలుకుంటారని డాక్టర్లు భరోసా ఇచ్చారు. ఈ వార్త తెలియగానే ఆయన అనుచరులు, వైసీపీ



కార్యకర్తలు ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

బొత్స అస్వస్థత వార్త తెలిసిన వెంటనే పలువురు రాజకీయ ప్రముఖులు ఆయన కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పరామర్శించారు. పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డితో పాటు ఇతర కీలక నాయకులు ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. ప్రస్తుతం ఆయనకు అందుతున్న వైద్య సదుపాయాల గురించి మరియు రికవరీ సమయం గురించి వైద్యులను అడిగి తెలుసుకుంటున్నారు. ఆస్పత్రి వద్ద ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భారీగా భద్రతను కూడా ఏర్పాటు చేశారు.

# మహిళలకు వరం.. హెచ్‌పీవీ వ్యాక్సిన్




**క్రైం కౌంటర్ న్యూస్ :** చిత్తూరు రూరల్, గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్‌తో జిల్లాలో ఏటా వందల మంది మహిళలు మృత్యువాత పడుతున్నట్లు సమాచారం. ఈ మరణాలకు అడ్డుకట్ట వేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంకల్పించాయి. సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిల్లోమా వైరస్) వ్యాక్సిన్‌ను మహిళలందరికీ ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించారు. తొలి దశలో 14 ఏళ్ల బాలికలకు వ్యాక్సిన్ అందించనున్నారు. ఈ ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని శనివారం సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు.

హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంచనున్నారు. ఈ వ్యాక్సిన్ నాలుగు రకాల గర్భాశయ క్యాన్సర్లను నిరోధిస్తుంది. హెచ్‌పీవీ టైప్ 6, 11, 16, 18 రకాల నుంచి రక్షణ కల్పిస్తుందని వైద్య నిపుణులు తెలిపారు.

వైరస్ ఎలా వ్యాపిస్తుందంటే..

హెచ్‌పీవీ వైరస్ సురక్షితం కాని లైంగిక చర్యలతో సులభంగా వ్యాపిస్తుంది. అలాగే హెచ్ఐవీ, ఎయిడ్స్ ఉన్నవారిలో లేదా వ్యాధి నిరోధకత తక్కువగా ఉన్నవారిలో వైరస్ వ్యాపిస్తుంది. చిన్న వయస్సులో గర్భధారణ, ఎక్కువ మంది పిల్లలను కనడం ఈ వైరస్ వ్యాప్తికి కారణమని వైద్యులు చెబుతున్నారు. పొగతాగడం వల్ల కూడా క్యాన్సర్ ప్రమాదం పెరుగుతుంది. ఈ క్యాన్సర్ 20 ఏళ్ల పైబడిన వారిలో ఎప్పుడైనా రావచ్చు. 35-44 ఏళ్ల మధ్య ఉన్న మహిళల్లో ఎక్కువగా బయటపడుతుంది. 9-14 ఏళ్లలోపు బాలికలు హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించుకోవడం ఉత్తమమని వైద్యులు అంటున్నారు. ఈ కారణంగానే ప్రభుత్వం ముందుగా 14 ఏళ్ల వారికి మొదట వ్యాక్సిన్ ఇవ్వనుంది.

పేదలకు వరం..

సర్వైకల్ క్యాన్సర్‌పై కొందరిలో అవగాహన ఉన్నా.. నివారణ కోసం తీసుకునే హెచ్‌పీవీ వ్యాక్సిన్ ధర ఖరీదైంది కావడంతో పేదలు వెనకడుగు వేస్తున్నారు. 15 ఏళ్లలోపు బాలికల కోసం ప్రస్తుతం మార్కెట్‌లో అందుబాటులో ఉన్న గార్డాసిల్-4 టీకాను రెండు డోసుల్లో తీసుకోవాలి. ఒక్కో డోసు ధర రూ. 3300 నుంచి రూ. 4000 వరకు ఉంది. 15 ఏళ్లలోపు వారికి రెండు డోసులు, 15 ఏళ్ల పైబడిన వారికి మూడు డోసులు తీసుకోవాలి. ఈ పరిస్థితుల్లో వ్యాక్సిన్ ఉచితంగా ఇవ్వనుండటం పేదలకు వరమనే చెప్పాలి.

18,500 మందికి బాలికలకు లబ్ధి

జిల్లాలో 14 ఏళ్ల బాలికలు సుమారు 18,500 మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ డేటాను రాష్ట్ర ప్రభుత్వానికి అందించారు. దీనికి అనుగుణంగా వ్యాక్సిన్‌ను జిల్లాకు సరఫరా చేయనున్నారు. అయితే ఏ కంపెనీ ఇస్తారో, ఎన్ని డోసులు ఇస్తారనే విషయం తెలియాల్సి ఉందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు.

4,185 మంది క్యాన్సర్ అనుమానితులు

జిల్లాలో నిర్వహిస్తున్న ఎన్‌సీడీ సర్వే ద్వారా 4185 మందికి సర్వైకల్ క్యాన్సర్ అనుమానితులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అందులో 140 మందికి క్యాన్సర్ నిర్ధారణ అయినట్లు సమాచారం.

# పరీక్షలు రాసేందుకు వెళ్తున్న ప్రైవేట్ కళాశాలలకు చెందిన బీఈడీ విద్యార్థులు

**జోరుగా మాస్ కాపీయింగ్, ఇష్టారాజ్యంగా సాగుతున్న వ్యవహారం**

**గైర్హాజరైన వారిస్థానంలో ఇతర వ్యక్తులు , కళాశాలల సిబ్బందే ఇన్విజిలేటర్లు**

**కన్నెత్తిచూడని యూనివర్సిటీ అధికారులు విస్మయం వ్యక్తం చేస్తున్న ప్రజలు**

**క్రైం కౌంటర్ న్యూస్ :** దర్శి, ఫిబ్రవరి 27 భావిభారత పౌరు లకు విద్యను బోధించే గురువుల పోస్టులకు అవసరమైన బీఈడీ పరీక్షలు ప్రహసనంగా మారాయి. ప్రైవేట్ బీఈడీ కళాశాల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నప్పటికీ పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. పరీక్షలలో జరుగుతున్న వ్యవహారాన్ని చూసి ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో బీఈడీ మొదటి సెమిస్టర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఒక్క దర్శిలోనే 17 బీఈడీ కళాశాలలు ఉన్నాయి. ఒక్కో కళాశాలలో 110 మంది విద్యార్థులు ఉంటారు. వీరిలో 90శాతం మంది ఇతర రాష్ట్రాలకు చెందిన వారే. ఫీజులు చెల్లించి పరీక్షలకు హాజరుకావడం తప్ప ఒక్కరోజు కూడా బోధనా క్లాసులు జరిగిన దాఖలాలు లేవు. ఎలాంటి బోధన లేకుండా పాస్ గ్యారెంటీ పేరుతో కొంతమంది దళారులు ఒడిశా, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులను ఇక్కడ చేర్పిస్తున్నారు. వారి నుంచి ఫీజులు, ఇతర మేనేజ్‌మెంట్ వ్యవహారాల కోసం లక్షలు వసూలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. చదువులతో పనిలేకుండా బీఈడీ సర్టిఫికెట్ వస్తుండటంతో దళారులు అడిగిన ప్రకారం సొమ్ము చెల్లించి పరీక్షలకు హాజరవుతున్నారు. అందుకనుగుణంగానే ఇక్కడ పరీక్షల్లో చూచిరాతలతో విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని మార్కాపురం, గిద్దలూరు, కంభం, ఇతర ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతోంది.

భారీగా నడుస్తున్న ముడుపుల దందా

ప్రైవేట్ బీఈడీ కళాశాలల్లో పనిచేసే సిబ్బందే ఇన్విజిలేటర్లుగా వ్యవహరిస్తున్నారు. ఏది అవస రమైనావిద్యార్థులకు వారు పూర్తిగా సహకరిస్తు న్నారు. కళాశాలల పనితీరు, పరీక్షల నిర్వహణను అజమాయిషీ చేస్తున్న యూనివర్సిటీ అధికారులు ముడుపులు తీసుకొని అక్రమాలకు సహకరిస్తున్నా రన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తమ చేయి తడిపిన




మేనేజ్‌మెంట్‌లకు చెందిన కేంద్రాలను యూనివర్సిటీ అధికారులు తనిఖీ చేయరు. మిగిలినచోట్ల అరకొర దాడులతో మమ అనిపిస్తు న్నారు. పరీక్షలు ఆరంభమైనరోజు మార్కాపురం, పొదిలి, చీరాల పట్టణాల్లో స్క్వాడ్ అధికారులు తనిఖీలు చేయగా తొమ్మిది మంది పట్టుబడ్డారు. వీరంతా మాస్ కాపీయింగ్‌కు పాల్పడటం, పుస్తకా లు చూచిరాస్తూ దొరకడంతో డీబార్ చేశారు. అన్నిప్రాంతాల్లో తనిఖీలు చేస్తే బీఈడీ పరీక్షల గుట్టురట్టు కావడం ఖాయం. విద్యాశాఖ మంత్రి లోకేష్‌కు ఫిర్యాద ప్రైవేట్ బీఈడీ కళాశాలల అక్రమాలు, ప్రహసనంగా మారిన పరీక్షల నిర్వహణపై కొంతమంది రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఏళ్ల తరబడి బోధన లేకుండానే బీఈడీ కళాశాలలు నడుస్తున్నాయని, ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు నేరుగా పరీక్షలకు హాజరవుతున్నారని ఫిర్యాదు చేసినట్టు సమాచారం. అందుకు స్పందించిన మంత్రి లోకేష్ సంబంధిత అధికారులను విచారణకు ఆదేశిస్తామని తెలిపినట్టు తెలిసింది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఈ అక్రమాలు కొనసాగడం పట్ల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. విద్యావ్యవస్థలో లోపాలను సరిదిద్ది నాణ్యమైన విద్యను అందించేందుకు మంత్రి నారా లోకేష్ ఎన్నో మార్పులు చేశారు. ప్రైవేట్ బీఈడీ విద్య నిర్వహణలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## సినిమా



# వెంకీ రిజెక్ట్ చేసిన కథతో బాలయ్య సినిమా..

తెలుగు సినిమా ఇండస్ట్రీకి ఉన్న నాలుగు మూల స్తంభాల్లో బాలకృష్ణ, వెంకటేష్ కూడా ఒకరు. సీనియర్ హీరోలు అయినప్పటికీ వీరు ఇప్పటికీ వేగంగా సినిమాలు చేస్తున్నారు. బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంటున్నారు. అలా ఈ ఇద్దరు హీరోల ఎన్నో సూపర్ హిట్స్, ఇండస్ట్రీ హిట్స్ ఉన్నాయి. అలాగే ఫ్లాప్ సినిమాలు కూడా ఉన్నాయి. ఇక వివిధ కారణాలతో వీరు కూడా చాలా సినిమాలు రిజెక్ట్ చేశారు. అందులో కొన్ని ఫ్లాప్ సినిమాలు ఉన్నాయి. మరికొన్ని హిట్ మూవీస్ ఉన్నాయి. అలా వెంకటేష్ రిజెక్ట్ చేసిన ఓ సినిమాతో బాలయ్య బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. ఏకంగా ఇండస్ట్రీ రికార్డులు బద్దలు కొట్టేశాడు. ఇంతకీ ఆ సినిమా ఏదనుకుంటున్నారా? నందమూరి నటసింహం నటించిన బ్లాక్ బస్టర్ సినిమాల్లో సమర సింహారెడ్డి ఒకటి. బి. గోపాల్ తెరకెక్కించిన ఈ ఫ్యాక్షన్ మూవీ అప్పట్లో ఎలాంటి సెన్సేషన్ సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇందులోని యాక్షన్ సన్నివేశాలు, డైలాగులు, పాటలు, బాలయ్య యాక్టింగ్.. ఇలా ఎన్నో అంశాలు హైలెట్ గా నిలిచాయి. అయితే ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, సమరసింహా రెడ్డి సినిమాలో హీరో పాత్రకు బాలకృష్ణ మొదటి ఎంపిక కాదట. ఈ కథను మొదట విక్టరీ వెంకటేష్‌కు వినిపించారట దర్శకుడు బీ. గోపాల్. వెంకటేష్ కు కూడా కథ బాగా నచ్చిందట. అయితే ఇందులో ఫ్యాక్షన్ మరీ ఎక్కువగా ఉండడంతో వెంకటేష్ వెనక్కడుగు వేశాడట. ఈ సినిమా స్టోరీ తనకు కథ పూర్తిగా సూట్ అవ్వదని.. ఈ క్యారెక్టర్ కు బాలయ్యే సరైన ఎంపిక అని వెంకీ స్వయంగా దర్శకుడికి చెప్పారట. దీంతో దర్శకుడు నేరుగా బాలకృష్ణ కు చెప్పగా ఆయన వెంటనే ఒకే చెప్పారట. ఇక ఆ తర్వాత సమర సింహారెడ్డి సృష్టించిన చరిత్ర గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ సినిమాలో బాలయ్య పవర్ ఫుల్ ఫ్యాక్షనిస్ట్ రోల్‌లో నటించగా, అంజలా జవేరి, సంఘవి, సిమ్రాన్ హీరోయిన్లుగా కనిపించారు. 1999 లో సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదలైన సమరసింహా రెడ్డి బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేసింది. టాలీవుడ్ లో ఫ్యాక్షన్ సినిమాలకు పునాది వేసింది సమరసింహా రెడ్డి అనే చెప్పుకోవచ్చు.





# ఉదయాన్నే దానిమ్మ జ్యూస్ తాగుతున్నారా?

దానిమ్మ ఒక సూపర్ ఫుడ్ కంటే తక్కువ కాదు. జ్యూసిగా ఉండి ఎర్రటి విత్తనాలతో నిండిన ఈ పండు యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాల నిధి. అందువల్ల, ఇది ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. కానీ, ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో దానిమ్మ రసం తాగడం ప్రారంభిస్తే మీ ఆరోగ్యానికి ఎంత మేలు జరుగుతుందో మీకు తెలుసా? అవును, ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో దానిమ్మ రసం తాగడం వల్ల శరీరం పోషకాలను వేగంగా గ్రహించి మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో దానిమ్మ రసం తాగడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ చూద్దాం..

ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాస్ దానిమ్మ రసం తాగడం వల్ల జీర్ణవ్యవస్థ ఉత్తేజితమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు. ప్రేగులు శుభ్రపడి, టాక్సిన్లు బయటకు వెళ్లి లివర్ పనితీరు మెరుగుపడుతుందంటున్నారు. ఇందులో విటమిన్ , యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండి, ఇన్ఫెక్షన్లను తట్టుకునే శక్తిని పెంచి, వాపులను తగ్గిస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో దానిమ్మ రసం తాగడం వల్ల జీర్ణక్రియ సరిగ్గా పనిచేస్తుంది. పేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది. దానిమ్మపండు తినడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ (ఎల్డీఎల్) తగ్గుతుంది. గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దానిమ్మలో విటమిన్ సి, ఫోలేట్ పుష్కలంగా ఉంటాయి. ఇది ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. దానిమ్మలో ఉండే మంచి ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. చక్కెర కలపని తాజా రసాన్ని ఉదయం 100–150 మి.లీ. తాగిన 20–30 నిమిషాల తర్వాత అల్పాహారం తీసుకోవడం మంచిదంటున్నారు. దానిమ్మ శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. దానిమ్మ మొటిమలను తగ్గించడానికి, చర్మాన్ని ప్రకాశవంతం చేయడానికి, వృద్ధాప్య సంకేతాలను నివారించడానికి సహాయపడుతుంది. దానిమ్మపండు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. అధిక రక్తపోటు (బిపి) ఉన్నవారికి దానిమ్మ మంచి పండు.



# పొటాషియం కోసం ఇవి తప్పక తినండి.!

ఇంటర్నెట్ డెస్క్: పొటాషియం మన శరీరానికి చాలా ముఖ్యమైన ఖనిజం. ఇది గుండె స్పందనను సక్రమంగా ఉంచడంలో సాయపడుతుంది. అలాగే కండరాల కదలికలు, నరాల సంకేతాల సరైన పనితీరు కోసం కూడా ఇది అవసరమవుతుంది. ముఖ్యంగా రక్తపోటును నియంత్రించడానికి, శరీరంలో ద్రవ సమతుల్యతను కాపాడుకోవడానికి పొటాషియం కీలక పాత్ర పోషిస్తుంది. దీని గురించి మాట్లాడితే చాలామంది ముందుగా అరటిపండ్లనే గుర్తుకు తెచ్చుకుంటారు. కానీ అరటిపండ్లతో పాటు మరెన్నో ఆహార పదార్థాల్లోనూ పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. అలాంటి ఐదు రకాల ఆహార పదార్థాలను గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

చిలగడదుంపలు

చిలగడదుంపలు తీపిగా ఉండటమే కాకుండా అనేక పోషకాలను కలిగి ఉంటాయి. 100 గ్రాముల చిలగడదుంపల్లో సుమారు 475 మిల్లీగ్రాముల పొటాషియం ఉంటుంది. అలాగే ఇవి విటమిన్–సీ, విటమిన్–ఏలకు మంచి వనరు.

సోయాబీన్స్

100 గ్రాముల సోయాబీన్స్‌లో సుమారు 18 గ్రాముల ప్రోటీన్, 515 మిల్లీగ్రాముల పొటాషియం ఉంటుంది. అదనంగా కాల్షియం కూడా ఉంటుంది.

పాలు

పాలలో విటమిన్–డి, విటమిన్–బి12 వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. 100 గ్రాముల పాలలో సుమారు 150 మిల్లీగ్రాముల పొటాషియం ఉంటుంది. రోజువారీ ఆహారంలో పాలను చేర్చడం వల్ల పొటాషియం అవసరం కొంతవరకు తీరుతుంది.

నేరేడు పండ్లు

నేరేడు పండ్లు పొటాషియానికి మంచి వనరు. ఇవి కంటి ఆరోగ్యానికి ఉపయోగపడే బీటా కెరోటిన్, లుటిన్, జియాక్సాంతిన్ వంటి పోషకాలను కూడా కలిగి ఉంటాయి.

నారింజ, ద్రాక్ష

నారింజ పండ్లు విటమిన్–సీకి ప్రసిద్ధి. కానీ వీటిలోనూ మంచి మోతాదులో పొటాషియం ఉంటుంది. ఒక చిన్న నారింజలో సుమారు 166 మిల్లీగ్రాముల పొటాషియం ఉంటుంది. అలాగే ద్రాక్షలోనూ పొటాషియం లభిస్తుంది.

పొటాషియం మన శరీరానికి అత్యవసరమైన ఖనిజం. అరటిపండ్లతో పాటు చిలగడదుంపలు, సోయాబీన్స్, పాలు, నేరేడు, నారింజ, ద్రాక్ష వంటి ఆహారాలను మితంగా తీసుకోవడం ద్వారా పొటాషియం అవసరాన్ని తీర్చుకోవచ్చు.

# పుదీనా ఆకుతో కలిగే అద్భుత ప్రయోజనాలు ఇవే..!

పుదీనా పురాతన వంటకాల మూలికలలో ఒకటిగా, జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు తలనొప్పి, ఉబ్బసం నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, మెంథాల్, ఫైటోన్యూట్రియెంట్లు పుష్కలంగా ఉంటాయి. పిప్పరమెంటులోని ముఖ్యమైన నూనెలు కడుపు తిమ్మిరి, ఆమ్లత్వం, వాయువును తగ్గిస్తాయి. ఛాతీ రద్దీని తగ్గించి, శ్వాసకోశ సమస్యలను నివారిస్తుంది.

# ఇంగ్లాండ్ చేతిలో పాకిస్థాన్ జాతకం..

ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026 క్లైమాక్స్‌కు చేరుకుంది. సెమీఫైనల్ బెర్తుల కోసం జట్ల మధ్య పోరు రసవత్తరంగా మారింది. ముఖ్యంగా గ్రూప్–2లో పాకిస్థాన్ పరిస్థితి ఇప్పుడు చావు రేవో అన్నట్టుగా తయారైంది. శుక్రవారం (ఫిబ్రవరి 27) ఇంగ్లాండ్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరుగుతున్న సూపర్–8 మ్యాచ్ ఫలితంపై పాకిస్థాన్ భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఈ ఒక్క మ్యాచ్ పాకిస్థాన్‌ను సెమీస్‌కు చేరుస్తుందా లేక ఇంటికి పంపిస్తుందా అన్నది తేలిపోనుంది. ప్రస్తుతం పాక్ అభిమానులంతా తమ జట్టు కోసం కంటే, ఇంగ్లాండ్ గెలవాలని ఎక్కువగా కోరుకుంటున్నారు.

సూపర్–8లో గ్రూప్–2 సమీకరణాలను ఒకసారి పరిశీలిస్తే.. ఇంగ్లాండ్ ఇప్పటికే సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. శ్రీలంక జట్టు వరుస ఓటములతో టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఇప్పుడు మిగిలిన ఒకే ఒక్క సెమీస్ బెర్త్ కోసం పాకిస్థాన్, న్యూజిలాండ్ జట్లు పోటీ పడుతున్నాయి. కివీస్ జట్టు రెండు మ్యాచ్‌లు ఆడి ఒక విజయం, ఒక రద్దుతో 3 పాయింట్లు సాధించింది. మరోవైపు సల్మాన్ ఆగా నేతృత్వంలోని పాకిస్థాన్ జట్టు ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచుల్లో ఒక్క విజయాన్ని కూడా నమోదు చేయలేకపోయింది. న్యూజిలాండ్‌తో మ్యాచ్ వర్షార్పణం కావడంతో ఒక పాయింట్ రావడమే పాకిస్థాన్‌కు దక్కిన ఏకైక ఊరట.

ఇప్పుడు అసలు ముచ్చట ఏంటంటే.. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ గెలిస్తే పాకిస్థాన్ ఆశలు గల్లంతవుతాయి. కివీస్ గెలిస్తే వారి పాయింట్లు 5కి చేరుతాయి. అప్పుడు పాకిస్థాన్ తన చివరి మ్యాచ్‌లో శ్రీలంకపై గెలిచినా కేవలం 3 పాయింట్ల దగ్గరే ఆగిపోతుంది. అంటే కివీస్ విజయం పాకిస్థాన్‌కు మరణశాసనమే. ఒకవేళ ఇంగ్లాండ్ చేతిలో న్యూజిలాండ్ ఓడిపోతేనే పాకిస్థాన్‌కు చిన్నపాటి అవకాశం ఉంటుంది. అప్పుడు పాక్ తన చివరి మ్యాచ్‌లో లంకను భారీ తేడాతో ఓడించి, మెరుగైన రన్ రేట్‌తో సెమీస్ చేరే ఛాన్స్ ఉంటుంది.

పాకిస్థాన్ జట్టు ఈ సూపర్ 8లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో మ్యాచ్‌లో కేవలం 2 వికెట్ల తేడాతో ఓడిపోయి చేజేతులా సెమీస్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఇప్పుడు తమ ప్రతాపం చూపడం కంటే, పక్క జట్ల ఫలితాలపై ఆధారపడటం పాక్ జట్టుకు అలవాటుగా మారింది. మరి ఇంగ్లాండ్ జట్టు న్యూజిలాండ్‌ను ఓడించి పాకిస్థాన్‌కు ప్రాణం పోస్తుందా? లేక కివీస్ గెలిచి పాకిస్థాన్‌ను విమానం ఎక్కించి పంపేస్తుందా? అన్నది తేలిపోనుంది.




# వరల్డ్ ఛాంపియన్లకు షాక్..

వరల్డ్ ఛాంపియన్ హోదాలో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన భారత మహిళల జట్టుకు వన్డే సిరీస్‌లో చేదు అనుభవం ఎదురైంది. గతేడాది నవంబర్‌లో వన్డే వరల్డ్ కప్ గెలిచిన తర్వాత టీమిండియా ఆడుతున్న తొలి వన్డే సిరీస్ ఇదే. అయితే, పొట్టి ఫార్మాట్ (ట20)లో అదరగొట్టిన మన అమ్మాయిలు, వన్డేల్లో మాత్రం వరుసగా రెండో మ్యాచ్‌లోనూ ఓటమి పాలయ్యారు. హోబర్ట్ వేదికగా శుక్రవారం జరిగిన రెండో వన్డేలో ఆస్ట్రేలియా 5 వికెట్ల తేడాతో భారత్‌పై ఘనవిజయం సాధించి, మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్‌ను కైవసం చేసుకుంది. వరల్డ్ కప్ సెమీఫైనల్లో భారత్ చేతిలో ఓడిపోయిన ఆసీస్, ఇప్పుడు స్వదేశంలో వరుస విజయాలతో దానికి ప్రతీకారం తీర్చుకుంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన భారత జట్టు నిర్ణీత ఓవర్లలో 251 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఓపెనర్లు స్మృతి మంధాన (31), ప్రతికా రావల్ (52) తొలి వికెట్‌కు 78 పరుగుల భాగస్వామ్యంతో మంచి ఆరంభాన్ని ఇచ్చారు. ప్రతికా తన అర్ధ సెంచరీతో ఆకట్టుకున్నప్పటికీ, ఆ తర్వాత మిడిల్ ఆర్డర్ తడబడింది. 100 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయి భారత్ కష్టాల్లో పడింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ పోరాడినప్పటికీ, అవతలి వైపు నుంచి ఆమెకు సరైన సహకారం అందలేదు. కాశ్వీ గౌతమ్ (25) తో కలిసి హర్మన్ 55 పరుగులు జోడించడంతో భారత్ గౌరవప్రదమైన స్కోరు సాధించింది. కానీ, ఆస్ట్రేలియా బ్యాటర్ల జోరు ముందు ఈ లక్ష్యం చాలా చిన్నదైపోయింది.

252 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు ఓపెనర్ ఫీబీ లిచ్‌ఫీల్డ్, జార్జియా వాల్ అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చారు. తన కెరీర్‌లో చివరి సిరీస్ ఆడుతున్న ఆసీస్ కెప్టెన్ అలిస్సా హీలీ (6) త్వరగానే అవుట్ అయినప్పటికీ, ఆ జట్టు ఏమాత్రం ఒత్తిడికి లోను కాలేదు. లిచ్‌ఫీల్డ్ కేవలం 62 బంతుల్లో 80 పరుగులు చేసి విధ్వంసం సృష్టించగా, 22 ఏళ్ల జార్జియా వాల్ (101 పరుగులు, 82 బంతులు) సెంచరీతో చెలరేగిపోయింది. వీరిద్దరూ రెండో వికెట్‌కు 119 పరుగులు జోడించి భారత్ ఆశలపై నీళ్లు చల్లారు. ముఖ్యంగా జార్జియా వాల్ కేవలం 80 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి ఆసీస్ విజయాన్ని సులభతరం చేసింది. భారత బౌలర్లు మధ్యలో మూడు వికెట్లు తీసి పుంజుకునే ప్రయత్నం చేసినప్పటికీ, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఆస్ట్రేలియా కేవలం 36.1 ఓవర్లలోనే, అంటే మరో 83 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది. హర్మన్‌ప్రీత్ సేన వరల్డ్ కప్ గెలిచిన తర్వాత ఆడిన తొలి వన్డే సిరీస్‌లోనే ఓటమిని చవిచూడటం అభిమానులను కాస్త నిరాశకు గురిచేసింది. సిరీస్ కోల్పోయిన భారత్, కనీసం చివరి మ్యాచ్‌నైనా గెలిచి పరువు నిలుపుకోవాలని చూస్తోంది. సిరీస్‌లో మూడో వన్డే ఇదే వేదికపై మార్చి 1న జరగనుంది.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com